విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 15 నవంబరు 2025 8 పేజీలు

పరిపాలనాదక్షుడు నెహ్రూ

జిల్లా కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారతదేశ తొలి ప్రధానిగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తన పరిపాలన దక్షత, ముందుచూపుతో దేశాన్ని పరిపాలించిన గొప్ప నాయకుడని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం జవహర్ లాల్ నెహ్రు జయంతి సందర్భంగా కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, రాష్ట్ర ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బారాజు, కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, యానాం మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, యానాం రీజినల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి అంకిత్‌తో కలిసి ఆయన ▶మిగతా 2లో..

నాణ్యమైన భోజనం అందించని ఏజెన్సీలపై చర్యలు

- నాణ్యతను పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది : కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర -ఏలూరు: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించని ఏజెన్సీలపై, సక్రమంగా పర్యవేక్షించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలలో భోజన పథకం అమలుపై సంబంధిత శాఖల అధికారులు, ఎంఈఓ లతో శుక్రవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యార్థులలో పౌష్టికాహార లోపం లేకుండా ఉండేలా ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నదని, అటువంటి పథకాన్ని సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు,

అంగన్వాడీ కేంద్రాలలో నిర్దేశించిన మెనూ ప్రకారమే భోజనం అందించాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితులలోను రాజీ పడవద్దని, నాణ్యమైన బియ్యం, కూరగాయలు, ఆహార తయారీ పదార్థాలు నాణ్యతతో ఉండేలా చూడాలని, భోజనం తప్పనిసరిగా పూర్తి శుచి, రుచిగా ఉండాలన్నారు. కొన్ని పాఠశాలల్లో భోజనం రుచిగా లేని కారణంగా కొంతమంది విద్యార్థులు భోజనం స్వీకరించడం లేదని, అందుకుగల కారణాలు,లోపాలను గుర్తించి నూరుశాతం మంది విద్యార్థులు భోజనం స్వీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు,తల్లిదండ్రుల సూచనలు, అభిప్రాయాలను కూడా పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. నాణ్యమైన బియ్యం మాత్రమే వినియోగించాలని, భోజనం తయారీ పదార్థాలు పరిశీలించాలని, ఏజెన్సీ వారు రుచిగా వండేలా చూడాలని,లేనిపక్షంలో ఏజెన్సీ ని మార్చాలన్నారు. ఇటీవల ఆహార కమిషన్ సభ్యులు తనిఖీలో అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు,మహిళలకు అందించే ఆహారం నాణ్యత లేకపోవడం, నూనె, గుడ్లు వంటి స్టాక్ సక్రమంగా లేనట్లుగా గుర్తించారని, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ఇంత అధ్వా నపరిస్థితులలో ఉండడంపై ఐసిడిఎస్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ సూపర్వైజర్లు, సిడిపిఓలు సరైన పర్యవేక్షణ, తనిఖీలు ▶మిగతా 2లో..

చిన్ననాటి నుంచే పఠనాశక్తి పెంచుకోవాలి

కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా పాల్గొన్నారు. తొలుత జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మనీషా మాట్లాడుతూ, చిన్నతనం నుంచే పఠనాసక్తి పెంచుకోవాలని, మీరు చదివే తరగతి పుస్తకాలతో పాటు లోక జ్ఞానంపై ఔపోసన పట్టాలని, విజ్ఞానాన్ని పెంచుకోవాలని, వాటితో భవిష్యత్‌కు అవసరమయ్యే జ్ఞాన సముపార్జనకు పునాదులు వేసుకోవాలన్నారు. ఇది నిరంతర ప్రక్రియలా కొనసాగించాలన్నారు. మార్కెట్ కమిటీ అధ్యక్షులు బచ్చు శేఖర్ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదతో పాటు మానసికాభి

వృద్ధి పెరుగుతుందన్నారు. కాకినాడ నగర టీడీపీ అధ్యక్షులు మల్లిపూడి వీరు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ఉద్యమానికి అయ్యంకి వెంకట రమణయ్య నాంది పలుకగా పాతూరి నాగభూషణం దీనిని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి గ్రంథాలయాల ఏర్పాటుకు ఐదు దశాబ్దాల పాటు కృషి చేశారన్నారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ వివిధ రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పబ్లిక్ సర్వీసు కమిషన్, సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలకు సంబంధించినవి, ఎన్‌డిఎ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే సర్వీసు ఉద్యోగాలకు సంబంధించి అవసరమైన పుస్తకాలతోపాటు సాహిత్యం, ▶మిగతా 2లో..



షుగర్ నివారణలో నూతన మార్గాలు

డిఎంహెచ్ఓ దుర్గారావు దొర

విశాలాంధ్ర - అమలాపురం : ప్రజలందరికీ డయాబెటిస్ నివారణ, నిర్వహణలో నూతన మార్గాలను వైద్య సిబ్బంది తెలియజేస్తూ షుగర్ వ్యాధి వ్యాప్తిని అరికట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. దుర్గారావు దొర పిలుపునిచ్చారు. శుక్రవారం ఎయిమ్స్ కళాశాలలో ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం వైద్య సిబ్బందితో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 14న ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. డయాబెటిస్‌కు సంబంధించిన అవగాహన, నివారణ, నిర్వహణపై ▶మిగతా 2లో..

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

విశాలాంధ్ర - రాజోలు : నియోజవర్గంలో అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని పాలగుమ్మి గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.32 లక్షల ఎన్‌ఆర్‌జీఎస్ నిధులతో నూతనంగా గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. అనంతరం స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సమస్యలపై చర్చించారు. అన్ని సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని గ్రామ సమస్యలను కూడా సోషల్ మీడియా ద్వారా వెలికి తీయాలని అన్నారు. సోషల్ ▶మిగతా 2లో..

వాడపల్లి అభివృద్ధికి విశేష కృషి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త విక్టరీ బజార్స్ అధినేత గొలుగూరి వెంకట్ రెడ్డి అందజేసిన రూ.20లక్షల విలువైన బ్యాటరీ కార్లను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ట్రయల్ రన్‌లో పాల్గొన్నారు. దివ్యాంగులకు, వృద్ధులకు ఉపయోగపడే బ్యాటరీ

కార్లను అందించిన విక్టరీ బజార్స్ అధినేత గొలుగూరి వెంకటరెడ్డిని ఆయన అభినందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ, దేవాదాయశాఖ, రుడా, ఓఎన్జీసీ నిధుల ద్వారా ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. రూ.12కోట్లతో శ్రీనివాసం పేరుతో రూములు, డార్మిటరీల నిర్మాణం జరుగుతుందన్నారు. వాడపల్లి నుంచి రావులపాలెం వరకు ఏటిగట్టు రహదారి నిర్మాణం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ.6 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. గత ఆరు నెలలుగా విక్టరీ బజార్స్ ఆధ్వర్యంలో ట్రయల్ రన్‌గా ఒక ఉచిత బస్సు నడుపుతున్నారని, ఒక్కో బ్యాటరీ వాహనంలో 14 మంది ప్రయాణించేలా, రెండు బ్యాటరీ వాహనాలు అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాయల జగన్నాథం, ముళ్ళపూడి భాస్కరరావు, పాలూరి సత్యానందం, తోట రజిని, ఏపుగంటి రాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

విశాలాంధ్ర-లింగపాలెం: సహకార సంఘ వారోత్సవాలను లింగపాలెం మండలంలోని సహకార సంఘాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సహకార సంఘ పతాకాన్ని ప్రతి సంఘంలో ఆవిష్కరించారు.

ఏడు రోజుల పాటు జరిగే ఈ వారోత్సవాలలో రైతులను చైతన్య పరిచి సంఘాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళిక రూపొందిస్తామని చైర్మన్లు తెలిపారు.రైతులకు సహకార సంఘాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, వీటి మనుగడకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. వారోత్సవాల ప్రారంభ కార్యక్రమాలలో చైర్మన్లు మోరం పూడి మల్లికార్జునరావు, గరిమెళ్ళ చలపతి, నిమ్మగడ్డ సుధాకర్(సుధా) యునుగంటి దినేష్, మండపు నాని, సహకార సంఘ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం, ధర్మాజీగూడెం గ్రంథాల యాల్లో వారోత్స వాలు మొదల య్యాయి. బాలల దినోత్సవం సందర్భంగా జరిగే వారోత్సవాలలో పలు కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహిస్తామని గ్రంథాలయ అధికారులు తెలిపారు. వారోత్సవాలను పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రంథాలయ అధికారులు, ప్రజా ప్రతినిధులు లతీఫ్,వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రపంచ మధుమేహ నివారణ దినోత్సవం

విశాలాంధ్ర -ఏలూరు: ప్రపంచ మధుమేహ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పవర్ పేట యూపీహెచ్సీలో అవగాహన కార్యక్రమం నిర్వహించి నట్టు డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ జాన్ అమృతం తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచ మధుమేహ నివారణ దినోత్సవం గురించి ఆమె మాట్లాడుతూ మధుమేహం రాకుండా తీసుకోవలసిన

జాగ్రత్తలు వివరిస్తూ, వచ్చిన తర్వాత ఎటువంటి జాగ్రత్తలు పాటించాలో వివరించారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 14న నిర్వహిస్తారన్నారు. మధుమేహ (షుగర్ వ్యాధి) నియంత్రణకు అవసరమైన ఇన్సులిన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త సర్ ఫ్రెడరిక్ బాంటింగ్ పుట్టినరోజు జ్ఞాపకార్థం ఈ తేదీని ఎంపిక చేశారన్నారు. కార్యక్రమంలో ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డా.నరేంద్ర కృష్ణ, ఏవో డాక్టర్ గంగాభవాని , డాక్టర్ పూజ, డాక్టర్ ట్వింకిల్, యూపీఎస్సీ డాక్టర్ గౌతమ్ రాజు, డాక్టర్ భార్గవి, డిఎంహెచ్ఓ, యూపీహెచ్సీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జన నిలయాలు

విశాలాంధ్ర-భీమడోలు: జ్ఞానాన్ని అందించే దేవాలయాలు గ్రంథాలయాలని, సమాజాన్ని చైతన్యవంతులను చేసే కేంద్రాలని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. శుక్రవారం భీమడోలు శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుడు కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా

నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే ధర్మరాజు రిబ్బన్ కట్ చేసి, జ్యోతిప్రజ్వలన చేసారు. గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించి వేడుకలు ప్రారంభించారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయ సేవలను వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. భీమడోలు నూతన గ్రంథాలయ భవనం నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం చిన్నారులకు లైబ్రరీ మెంబర్షిప్ అందించారు. శతక పద్యాల పోటీలు, వందేమాతరం పూర్తి గేయాలాపన పోటీలు జరిగాయి. కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తుమ్మల ఉమా మహేశ్వర రావు, ఏఎంసీ చైర్మన్ శేషపు శేషగిరి, జనసేన, టీడీపీ మండల అధ్యక్షులు మదన్, పెద్దిరాజు, ఉత్తమ ఉపాధ్యాయులు మండే సుధాకర్, కూటమి నాయకులు పుల్లయ్యనాయుడు, సుబ్రహ్మణ్యం మూర్తి, పటేల్, రవి,గణ, అజయ్, ముప్పిరిశెట్టి సుబ్రహ్మణ్యం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీవో అధికారుల స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం :రహదారి నిబంధనలు ప్రతి వాహనదారుడు కచ్చితంగా పాటించి సురక్షిత ప్రయాణం కొనసాగించాలని జంగారెడ్డిగూడెం ఆర్టీవో ఎస్ఎస్ రంగనాయ కులు తెలిపారు. డిటిసి షేక్ కరీం ఆదేశాలు మేరకు జంగారెడ్డిగూడెంలో శుక్రవారం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా స్కూల్ బస్సులు తనిఖీ నిర్వహించారు.సరైన పత్రాలు ,ఫైర్ ఎక్సటింగేశర్,ఎమర్జెన్సీ డోర్ ,ఫస్ట్ ఎయిడ్ కిట్ ,డ్రైవింగ్ లైసెన్స్ లేని 14 వాహనాలకు అపరాధ రుసుములు విధించినట్టు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట

ఉండాలని, ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్, ఫోర్‌వీలర్స్ నడిపేవారు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో జంగారెడ్డిగూడెం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కేడివి రవి గోపాల్, సిహెచ్ సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే సహకార సంఘాల ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర-టి నరసాపురం: రైతు సంక్షేమమే సహకార సంఘాల ప్రధాన లక్ష్యమని మక్కినవారి గూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్ పర్సన్ ఆచంట సూర్యనారాయణ తెలిపారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని మక్కినవారిగూడెం సొసైటీ ఆవరణలో సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ ఆచంట సూర్యనారాయణ జెండా ఆవిష్కరించి వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివృద్ధికి సహకార

సంఘాలు దోహదపడతాయి అన్నారు. రైతులకు సొసైటీలు అనేక రకాల సేవలు అందిస్తున్నాయని వాటిని వినియోగించుకొని అభివృద్ధి చెందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిఇఓ యువివి సత్య నారాయణ, సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

ప్రత్యేక కృషి (1వ పేజీ తరువాయి)

మీడియా గ్రామాభివృద్ధికి ఒక వేదికగా ఉపయోగించాలని తెలిపారు. ఒక్కొక్కటిగా సమస్యలకు పరిష్కారం చూపుతామని అన్నారు. అనంతరం పొదలాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గొల్లపల్లి అమూల్య, ఎంపీపీ కదలి దుర్గ, పొదలాడ గ్రామ సర్పంచ్ కదలి సత్యనారాయణ, కూటమి నాయకులు చాగంటి స్వామి, బందెల పద్మ, పి.బుజ్జి, మోకా పార్వతి తదితరులు పాల్గొన్నారు.

నూతన మార్గాలు (1వ పేజీ తరువాయి)

ప్రజల దృష్టి సారించే అతి పెద్ద గ్లోబల్ క్యాంపెయిన్ అన్నారు. 2025 సంవత్సరానికి ఈ దినోత్సవ థీమ్ దయాబెటిస్ అండ్ వెల్-బీయింగ్‌గా నిర్వహించామన్నారు. ముఖ్యంగా పని ప్రదేశాల్లో ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడం, మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టడం, దయాబెటిస్ ఉన్న వారికి సమగ్ర, సమానమైన, నాణ్యత స్థాయిలో వైద్యం అందించడంపై వైద్య సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. 5-10% బరువు తగ్గడం కూడా దయాబెటిస్ నియంత్రణలో గణనీయమైన మార్పులు తీసుకొస్తుందన్నారు. సుమారు 200 మందికి షుగర్, బిపి, వైద్య పరీక్షలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్కే ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుమలత, వైద్యులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

పఠనాశక్తి పెంచుకోవాలి (1వ పేజీ తరువాయి)

సంస్కృతం, నవలలు, భక్తి, విద్య, ఆరోగ్యం, చరిత్ర తదితర రకాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థులందరూ గ్రంథాలయ వారోత్సవాల్లో తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో వక్తలను అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ అధికారి ఇన్చార్జ్ కె. కిషోర్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం. శ్రావ్య, గ్రంథాలయ సిబ్బంది, ఎవిఎస్ నాగేంద్ర కుమార్, ఎన్‌వివిఎస్ ఫణీంద్ర కుమార్, టి. వీర్రాజు, జి. దుర్గాప్రసాద్, వి. అరుణ, కార్యాలయ సిబ్బంది ఎస్.రాజు, టి. సాయి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలపై చర్యలు (1వ పేజీ తరువాయి)

లేకపోవడంతో ఇటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అంగన్వాడీ సూపర్వైజర్లు, సిడిపిఓలు అంగన్వాడీ కేంద్రాల తనిఖీలు చేసిన వివరాలను తనకు సమర్పించాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పిడి శారద, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ మూర్తి, డిఎస్ ఓ విలియమ్స్, ఎంఈఓ లు, ప్రభృతులు పాల్గొన్నారు.

నెహ్రూ (1వ పేజీ తరువాయి)

చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జాతీయ ఉద్యమ కాలంలో దేశ స్వాతంత్ర్యం కోసం జవహర్ లాల్ నెహ్రూ అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారన్నారు. భారతదేశ తొలి ప్రధానిగా మంచి పరిపాలనదక్షత, ముందు చూపుతో దేశ అభివృద్ధిలో ఆయన కీలకమైన పాత్ర పోషించిన గొప్ప నాయకుడని కలెక్టర్ షణ్మోహన్ కొనియాడారు. ఆయన జన్మదినాన్ని ప్రతి ఏటా బాలల దినోత్సవంగా జరుపు కుంటున్నామ న్నారు.

కార్యక్రమంలో కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్మోహన్ రావు, వివిధ విభాగాల అధిపతులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఆధార్ మొబైల్ క్యాంపులు

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలంలో 5-7 సంవత్సరాల చిన్న పిల్లలకు స్పెషల్ మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి. రెడ్డియ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఆధార్ క్యాంపులు ఈనెల 17వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ఆధార్ మొబైల్ క్యాంపులు 17 నుండి 26 వరకు

మోగల్లు -2, కొండేపూడి, విస్సాకోడేరు-1 గ్రామ సచివాలయాల వద్ద ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఈ సేవల గురించి సంబంధిత గ్రామ సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది చిన్నపిల్లల తల్లులకు తెలియజేసి ఆధార్ మొబైల్ క్యాంపులు సద్వినియోగపరుచుకునేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత సచివాలయ సిబ్బంది ఆధార్ క్యాంపునకు వచ్చే లబ్దిదారులకు కనీస వసతులు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు.

విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర- చింతలపూడి: విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధుబాబు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ

పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు మాట్లాడుతూ పిల్లలు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థితికి చేరాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవడం వల్ల జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. విద్యా బుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయులకు చదువుతున్న స్కూలుకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ టి.సత్యవతి, చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.క్రాంతి కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, న్యాయవాదులు ఉమర్ ఫారూఖ్, కేకే దుర్గాభవాని, సోషల్ వర్కర్ ఎండి అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-లింగపాలెం: పార్టీ అభివృద్ధికి అందరూ కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్‌ను కోరారు. తాడేపల్లి లోని వైసీపీ కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డితో లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో చింతలపూడి నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులపై చర్చించారు.

ప్రతి నాయకుడు ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాలలో పాలుపంచుకోవాలని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా ఉండాలని సూచించారు. పార్టీ చేసే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలు

విశాలాంధ్ర-లింగపాలెం: రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 ఇంటర్ డిస్ట్రిక్ట్ నెట్‌బాల్ ఛాంపియన్షిప్ పోటీలో ధర్మాజీగూడెంలోని క్రిసాలిస్ అంతర్జాతీయ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి జయరాజు తెలిపారు.ఈ పోటీలు శని,ఆది,సోమ మూడు రోజులు నిర్వహించబడతాయని వెల్లడించారు.



రాష్ట్రంలోని 23 జిల్లాలకు చెందిన 46 టీములు ఈపోటీలలో పాల్గొంటారని తెలిపారు. బాలురు,బాలికలకు పోటీలు నిర్వహిస్తారు. మూడు రోజులు పాటు జరిగే క్రీడలకు క్రిసాలిస్ పాఠశాల అన్ని వసతులు కల్పిస్తున్నట్లు డైరెక్టర్లు తాడేపల్లి రాజా క్రాంతి కుమార్,బి.విజయ్ తెలిపారు.

కుక్కునూరులో క్షుద్రపూజల కలకలం

- ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఘటన
- భయాందోళనకు గురైన విద్యార్థులు

విశాలాంధ్ర - కుక్కునూరు: కుక్కునూరు మండల కేంద్రంలో క్షుద్రపూజలు చేసిన ఘటన కలకలం రేపాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు శుక్రవారం ఉదయం కనిపించాయి.

కళాశాల విధులకు,తరగతులకు హాజరైన అధ్యాపకులు, విదార్థులకు క్షుద్రపూజలు చేసిన దృశ్యాలు కంటబడ్డాయి. బాలికల మరుగుదొడ్ల పక్కన ఈ దృశ్యాలు కనిపించడంతో బాలికలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పసుపు, కుంకుమ,నిమ్మకాయలతో బొమ్మ గీసిన ఆనవాళ్లు ఉన్నాయి.ఈ సందర్భంగా విశాలాంధ్ర ప్రతినిధితో కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ గతంలో కూడా ఇటువంటి సంఘట నలు చోటుచేసుకున్నాయని, కళాశాలకు విద్యార్థులు రావాలంటే భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.

భక్తులకు అన్నప్రసాద వితరణ

విశాలాంధ్ర- ఉండి: కాలి నడకన చిన్న తిరుపతికి వెళ్లే భక్తులకు అన్నప్రాసద వితరణ చేసినట్టు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గాదిరాజు రంగరాజు తెలిపారు. ఉండి నిరంకారి బాబా ఆశ్రమం సమీపంలో ఉండి లయన్స్

క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు చెక్కర పొంగలి, పులిహోర, మజ్జిగ, లస్సి, త్రాగునీరు పంపిణీ చేశారు. దాత రుద్రరాజు నరసరాజు మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ద్వారక తిరుమల వెళ్లే భక్తులకు ఈ కార్యక్రమం నిర్వహించి నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేగేశ్న అనంతలక్ష్మీ, కాగిత మహం కాళి, బుద్ధరాజు సుబ్బరాజు, కార్యదర్శి పెన్మెత్స రంగప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

మధుమేహవ్యాధిగ్రస్తులు జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం కాశిపాడు గ్రామ సచివాలయం సిబ్బంది, పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా గణపవరం మండలం ఆధ్వర్యంలో పిఎంపి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఏఆర్కె పరమేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం గ్రామ సచివాలయం వద్ద ప్రపంచ మధుమేహ దినోత్సవ అవగాహన, ర్యాలీ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తెర్లి నాగరాజు

మాట్లాడుతూ మధుమేహ వ్యాధిపై ప్రజలు అవగాహన పెంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆహార అలవాట్లు మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జంపన పద్మావతి రమేష్ రాజు గ్రామ సచివాలయం సెక్రటరీ జాషువా, వీఆర్వో పి.మహాలక్ష్మి, ఎన్.సుధాకర్ రాజు, కోట ఆదినారాయణ, ఎస్ ఆంజనేయులు,పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది ,రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఏ ఎన్ ఎం యేసమ్మ, పి యం పి సభ్యులు శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల నిర్వహణకు అధికారులు కృషి చేయాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు సంబంధిత అధికారులు కృషి చేయాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఇమ్మణి రాజేశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం రాజేశ్వరి ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ప్రాంగణాన్ని పరిశీలించారు. ఇటీవల బస్టాండ్ ప్రాంగణం అధ్వానంగా ఉండడంతో తరచూ ప్రయాణికుల నుంచి

ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో పలుమార్లు రాజేశ్వరి ప్రాంగణాన్ని పరిశీలించి ఆర్టీసీ అధికారుల దృష్టికి సమస్యలు తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో డిపో మేనేజర్ గంగాధర్, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రాంగణాన్ని పరిశీలించి సమావేశం అయ్యారు.బస్టాండ్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ పనులలో బస్టాండ్ అభివృద్ధి పనులను చేర్చి ప్రక్షాళన చేయాలని పంచాయతీ కార్యదర్శి కే సురేష్ కు సూచించారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర -భీమవరం: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, విజ్ఞానాన్ని పెంపొం దించే భాండాగారాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శాఖా గ్రంథాలయంలో ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ, గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో గ్రంథాలయాలు ప్రముఖ పాత్ర వహించాయని అన్నారు. గ్రంథాలయాల్లో పుస్తకాలు చదివి ఎంతోమంది మేధావులుగా తీర్చిదిద్దబడ్డారని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలని తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అల్లూరి నరసింహరాజు, ఉపాధ్యక్షులు కలిగొట్ల గోపాలశర్మ, కార్యదర్శి మూర్తి బాబు, సంయుక్త కార్యదర్శి అల్లు శ్రీనివాసు, మానవతా సంస్థ చైర్మన్ బుద్ధరాజు వెంకటపతి రాజు, కారుమూరి సత్యనారాయణ, గ్రంథాలయ అధికారి ఎస్.వెంకటేశ్వర రావు, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

కలిదిండి: గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ఎల్. వి ఎస్. రామకృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, జవహర్లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భంగా గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట

రమణయ్య, నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం మనకు మంచి నేస్తమని, ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పుస్తక పఠనం వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం 4,5వ తరగతులు విద్యార్థులకు పద్యముల పోటీ నిర్వహించారు. వీరిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపిక చేసి 20వ తేదీ న బహుమతి అందజేస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ అధికారి రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి నున్న. రమాదేవి,మసిముక్కు వెంకటేశ్వరరావు, ఆర్. సాగర్, డి. రమణి, సన్నీ బాబు, ఈ. గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో: స్థానిక గ్రంథాలయంలో బాలల దినోత్సవం, గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారి ఈజీఎస్వి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా జవహర్లాల్ నెహ్రూ, అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటాలకు గ్రామ ప్రథమ పౌరులు చౌటుపల్లి విక్టర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ మొట్టమొదటి ప్రధానిగా 17 సంవత్సరాల పాటు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టారని తెలి

పారు. మండల విద్యాశాఖ అధికారి-2 కొవ్వలి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి నెహ్రూ అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మక్కే వేణుగోపాలరావు మాట్లాడుతూ బాలలు అంటే నెహ్రూకు ఎంతో ఇష్టమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి.పద్మ, ఉపాధ్యాయులు దాసరి విజయదుర్గ, సర్నాల అరుణ, నీలావతమ్మ , విద్యార్థులు పాల్గొన్నారు.

పాలకోడేరు: గ్రంథాలయాలు విజ్ఞాన గని లాంటివని, జ్ఞానాన్ని పెంచడం కాకుండా మానసిక వికాసానికి దోహదం చేస్తాయని పలువురు వక్తలు అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పాలకోడేరు శాఖా గ్రంథాలయంలో గ్రామ సర్పంచి ఇంజేటి మరియమ్మ అధ్యక్షతన ప్రారంభ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డెల్టా వాటర్ కమిటీ చైర్మన్ మురళీ కృష్ణంరాజు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శి గోపి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ బాబు, కవి రచయిత తెన్నేటి మాస్టారు తదితరులు

పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించి గ్రామస్తులు దాతల సహకారంతో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు.

పెదపాడులో: ఆరోగ్యకరమైన వాతావరణంలో పిల్లలు స్వేచ్ఛగా ఎదిగేలా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పెదపాడు హైస్కూలు హెచ్ఎం పి. వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక శ్రీ కాకరాల చంద్రశేఖర రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాలలను పెంచే తీరు, నేర్పే విద్యపై రేపటి దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అన్నారు. తొలుత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఆయన

పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్రీడా ,సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ ఎం పి శ్రీనివాసరావు, ఫస్ట్ అసిస్టెంట్ జి విజయ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

గెడ్డ శివయ్య S/o. నాగయ్య, డోర్ నెం. 1-108, హరిజనకాలనీ, ఛానమిల్లి (గ్రా), నిడమర్రు (మం), ఏలూరు జిల్లా., ఆంధ్రప్రదేశ్, నేను ది.18.09.2025 తేదిన నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.X0543401ను ఒక బ్యాగులో పెట్టుకుని ఛానమిల్లి మా ఇంటి నుండి గణపవరం సెంటర్ కు మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా పడిపోయినది.

ఎంత వెదికననూ దొరకలేదు.కావున ఎవరికైననూ దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు.

డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు కృషి :ఎమ్మెల్యే

విశాలాంధ్ర- చింతలపూడి: గ్రంథాలయాలు విజ్ఞాన భాండా గారాలని చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ అన్నారు. బాలల దినోత్సవం, 58 వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చింతలపూడి పట్టణ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు. పండిట్ జవహర్ లాల్

నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని అన్నారు. పుస్తక రూపంలోనే కాకుండా మారుతున్న కాలానుగుణంగా డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ చైర్మన్ చీదరాల దుర్గాపార్వతి, మాజీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీ, నెహ్రూలకు నివాళి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ 136 వ జయంతి వేడుకను మండల కేంద్రమైన కొయ్యల గూడెం పట్టణంలో వినాయకుని ఆలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ, నెహ్రూ విగ్రహాల వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర పోరాటంలో నెహ్రూ చేసిన

పోరాటాన్ని బలుసు నాగేశ్వరరావు వివరించారు. మహాత్మా గాంధీ, నెహ్రూ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పొన్న రామచంద్రరావు, మండల పార్టీ అధ్యక్షుడు దారం సత్తిరాజు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు మద్దుకూరి బుచ్చిరాజు, సీనియర్ నాయకులు పాలి శ్రీనివాస్, రిక్షా కార్మికులు, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

చింతలపూడి, లింగపాలెం మండలాలను ఏలూరు డివిజన్ లో కలపడానికి సానుకూలత

విశాలాంధ్ర -చింతలపూడి రూరల్: చింతలపూడి, లింగపాలెం మండలాలను ఏలూరు డివిజన్లో కలపడానికి చింతల పూడి శాసనసభ్యులు సొంగా రోషన్ చేస్తున్న కృషికి సాను కూలత వస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం నూజివీడు డివిజన్ లో వున్న చింతలపూడి, లింగపాలెం మండలాలను ఏలూరు డివిజన్లో కలపాలని కోరుతూ ఎంఎల్ఎ రోషన్ ,రెవెన్యూ మంత్రి పేషిలో సమస్య తీవ్రతను వివరించినట్టు విశ్వసనీయ వర్గాల కథనం. సొంగా కృషికి సానుకూలమైన సంకేతాలు వచ్చాయని తెలుస్తోంది. దేవాదాయ

శాఖ సాంఘీక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులను కలిసి అనేక విషయాలను చర్చించినట్లు తెలుస్తోంది. ప్రత్యేకంగా చింతలపూడి నగర పంచాయతీ అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధమైన కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది.

నెహ్రూకు ఘన నివాళులు

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: స్వాతంత్ర్య సమరయోధులు భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 136వ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణం

లోని కార్ల స్టాండ్ వద్ద ఉన్న నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి మరీదు కృష్ణ, పిసిసి మాజీ కార్యదర్శి బీడీ రవికుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పరిమి సాగర్ కుమార్, కార్యదర్శి గోపె మురళి బాబు, అగిరిపల్లి, ముసునూరు, నూజివీడు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు చీకటి రాజు, సూర్యదేవర ప్రసాద్, యార్లగడ్డ ఆంజనేయులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు విఠల్ కుమార్, కార్ల స్టాండ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర- ఏలూరు : కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తులు దైవదర్శనాలు నిమిత్తం పంచారామ క్షేత్రాలకు వెళ్లేందుకు వీలుగా జిల్లా వ్యాప్తంగా అన్ని డిపోల నుండి ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేసినట్లు ఏలూరు జిల్లా డిపిటివో షేక్ షబ్నం చెప్పారు. ఇందులో భాగంగానే ప్రతి ఆదివారం రాత్రి సెమీ లగ్జరీ, సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేసినట్లు వివరిం చారు. ఈ సంవత్సరం ఆఖరి సోమవారం 17వ తేదీన కావడంతో 16వ తేదీ రాత్రి జిల్లా

వ్యాప్తంగా ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డిపోల నుండి పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నామన్నారు. ప్రతి డిపో నుండి ఈ ప్రత్యేక బస్సులు రాత్రి 8 గంటలకు బయలుదేరి దైవ దర్శనాల అనంతరం తిరిగి సోమవారం రాత్రికి ఆయా గమ్యస్థానాలకు చేరుకుంటాయన్నారు. ఈ ప్రత్యేక బస్సుల్లో సూపర్ లగ్జరీ చార్జీ రూ.1200లు, సెమీ లగ్జరీకి రూ.1100 ధరగా నిర్ణయించినట్టు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శబరిమల యాత్రకు గురుస్వాములు కోరిన విధంగా ప్రత్యేక టూర్ ప్యాకేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఏడు రోజులకు కూడా టూర్ ప్యాకేజీ కేవలం రూ.6100లకు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సూపర్ లగ్జరీ బస్సుతో పాటు స్వాముల కోరికపై నాన్ ఎసి స్టార్ లైనర్ స్లీపర్ కోచ్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. అందువల్ల శబరిమలై వెళ్ళే స్వాములుఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని షబ్నం సూచించారు. బస్సుల కోసం గురుస్వాములు సమీప డిపోల్లోని మార్కెటింగ్ సెల్ నెంబర్ 9346767670కు సంప్రదించవచ్చని డిపిటివో షబ్నం చెప్పారు.

షష్టి మహోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర -ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరం గ్రామంలో ఈ నెల 26వ తేదీ నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు జరగబోయే 91వ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి వారి షష్టి మహోత్స వాలకు సంబంధించిన గోడ పత్రికను శుక్రవారం ఉంగు టూరు ఎమ్మెల్యే శ్రీ పత్సమట్ల ధర్మరాజు ఆవిష్కరించారు.

కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్,మాజీ జడ్పీటీసీ సభ్యులు చింతల వాసు, కైకరం గ్రామ సర్పంచ్ సలగాల గోపి, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, షష్టి ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం మొయ్యేరు ప్రాథమిక వ్యవసాయ సహకార పర పతి సంఘం (సొసైటీ) ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సొసైటీ చైర్ పర్సన్ కాను మిల్లి వెంకటేశ్వరరావు (చంటి) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చంటి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి

చదువుతోపాటు పోటీల్లో పాల్గొని విజయం సాధించాలన్నారు. స్కూల్ పిల్లలకు మిఠాయిలు బిస్కెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఇంటూరి చంద్రమోహన్, సొసైటీ కార్యదర్శి (సీఈవో) మేడిచర్ల దుర్గా శ్రీనివాసరావు, సొసైటీ సిబ్బంది, విద్యార్థులు ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

కాళ్లలో:గ్రంథాలయాలలో నిక్షిప్తమైన విద్యానిధిని నేటితరం అందిపుచ్చు కోవాలని సర్పంచ్ బి. పరాలు అన్నారు. మండ లంలోని కోపల్లె శాఖ గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్స వాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో విద్యార్థులు పుస్తక పఠనం దినచర్యగా అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా అనేక పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల: ద్వారకా తిరుమలలో గ్రంథాలయ వారోత్సవం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కె. స్వర్ణలత రిబ్బన్ కట్ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ద్వారకాతిరుమల సంస్కృత ఉన్నత పాఠశాల టీచర్ టి. వెంకటలక్ష్మి, గ్రంథాలయ అధికారి యన్.సి.హెచ్.రామకృష్ణ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో జ్ఞాన సముపార్జన

విశాలాంధ్ర - చాట్రాయి : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని తెలుగు రైతు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం 58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా చాట్రాయి మండలం చనుబండలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని జ్ఞానాన్ని సంపాదించుకోవాలని తెలిపారు. గ్రంథాలయాల ద్వారా జ్ఞానాన్ని సంపాదించి ప్రతి ఒక్కరూ శక్తిమంతంగా తయారు కావా లని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు పాలెం ఎంపీటీసీ చింతగుంట్ల వెంకటేశ్వర రావు, నక్కా రాము, సీ హెచ్ మారేశ్వరరావు, బీజేపీ నాయకుడు నెక్కళపు వెంకటేశ్వరరావు అతిథులుగా పాల్గొని మాట్లాడారు.వెల్ఫేర్ అసిస్టెంట్ మురళీ మోహన్, మహిళా సంరక్షణా కార్యదర్శి విజయ లక్ష్మి,మోదుగు రవి, గవర వెంకటేశ్వర రావు, నాయుడు సాయి, లైబ్రరీ స్వీపర్ త్రివేణి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో: విద్యార్థులు చదువుతోపాటు గ్రంథాలయాలకు వెళ్లి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఉంగుటూరు గ్రామ సర్పంచి బందారు సింధు మధుబాబు

అన్నారు. ఉంగుటూరు శాఖ గ్రంథాల యంలో గ్రంథాలయ వారోత్సవాలను సర్పంచ్ ప్రారంభించారు. తొలుత పండిత్ నెహ్రూ చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీదేవి, అభివృద్ధి కమిటీ చైర్మన్ వి సాంబమూర్తి, గ్రామ ఉపసర్పంచ్ పాతూరి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

దెందులూరులో : జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ కొవ్వలిలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రు జీవిత విశేషాలను ఎస్ఎల్ఎన్విజి శర్మ, సోషల్ టీచర్ ఆర్‌వివి సత్యనారాయణ విద్యార్థులకు

తెలియజేశారు. స్వతంత్ర పోరాటంలో నెహ్రు పాత్ర, స్వాతంత్ర్యం వచ్చిన తదుపరి ప్రధాన మంత్రిగా దేశానికి చేసిన సేవను తెలియ చేశారు. పంచవర్ష ప్రణాళికలను ఏర్పాటు చేసి ప్రాజెక్ట్ లను నిర్మాణం చేసి లక్షలాది ఎకరాలకు నీరు అందించి ఆహార ధాన్యాల దిగుబడిలో స్వయం సమృద్ధిని సాధించిన తీరు, ఉక్కు కర్మాగారాలను స్థాపించి పారిశ్రామికీకరణను ఏవిధంగా ముందుకుతీసుకొని వెళ్ళారో, ఐఐటిలను స్థాపించి దేశంలో ఉన్నత విద్యను ఏవిధంగా ముందుకు తీసుకొని వెళ్ళారో,అలీన విధానం ద్వారా ఇతర దేశాలతో ఏవిధంగా విదేశాంగ విధానాన్ని అవలంబించారో విద్యార్థులకు వివరించారు.

కొయ్యలగూడెం : విద్యార్థులు చదువులలో మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ఎస్సీ

కాలనీలో ఉన్న ఎంపీపీ మూడో వార్డు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ట్రైకర్ చైర్మన్ శ్రీనివాస్ హాజరయ్యారు. విద్యా ర్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు నిర్వహించారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఎంపీపీ మెయిన్ పాఠశాలలో విద్యార్థులు కోలా హలంగా బాలల దినోత్సవం జరుపుకున్నారు. నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలవరం మార్కెట్ కమిటీ చైర్మన్ పి. రామారావు, ఏపీ ఎడ్యుకేషన్ ఇన్స్ట్రక్షన్ డైరెక్టర్ పెండ్యాల రమాదేవి, పారేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

డీఎన్నార్‌లో : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను డిఎన్నార్ కళాశాల సెంట్రల్ లైబ్రరీలో శుక్రవారం ఘనంగా

నిర్వహించారు. కళాశాల సెక్రటరీ కరస్పాం డెంట్ గాదిరాజు బాబు, ఉపాధ్యక్షులు గోకరాజు పాండురంగ రాజు, పాలకవర్గం సభ్యులు పి.రామకృష్ణంరాజు, ఎ.సురేంద్ర, పి.జి. డైరెక్టర్ కృష్ణమోహన్ విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ జి.మోజెస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎం.వెంకట్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టి నరసాపురం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని మండల విద్యాశాఖాధి కారిణి ఎస్. కళ్యాణి తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ను శుక్రవారం ఆమె ప్రారం భించారు. ముందుగా నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థులకు మొదటి రోజు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం గ్రంథాలయ పాలకులు ఆర్. కిషోర్ అధ్యక్షతన

జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లా డుతూ విద్యార్థులు బాల్యం నుంచే పుస్తక పఠనం అలవరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ట గూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తిరివీదుల పూర్ణచంద్రరావు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సీపీఐ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, బొరగం శ్రీనివాస్‌ను కోరారు. శుక్రవారం కొయ్యల గూడెం వ్యవసాయ మార్కెట్ యార్డులో రాష్ట్ర ట్రైకర్ చైర్మన్, పోలవరం నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ బొరగం శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన

గ్రీవెన్స్ (ప్రజా దర్బార్)లో కొయ్యలగూడెం మండలం పాత పరింపూడి గ్రామంలో ఉన్న బీసీ బాలుర వసతి గృహం, అంకాలగూడెం గ్రామంలో ఉన్న బీసీ కాలేజి బాలుర వసతిగృహం, వేరే మండలాలకు తరలించడంతో కొయ్యలగూడెం పట్టణంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు వసతి గృహాలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి కొయ్యలగూడెం పట్టణంలో ఉన్న పలు వసతి గృహాలను, కార్యాల యాలను , పలు రాజకీయ పార్టీల నాయకులు వారి ప్రాంతాల అభివృద్ధి కోసం తరలించుకు పోతున్నారని కొయ్యలగూడెం పట్టణంలోనే కొనసాగించాలని అన్నారు. కొయ్యలగూడెంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పటివరకు ఎక్కడ ఏర్పాటు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి లక్క లక్ష్మణరావు, సీనియర్ నాయకులు దుగ్గిరాల నారాయణరావు, ఎర్రంపేట గ్రామ శాఖ కార్యదర్శి చింతలపూడి దుర్గారావు పాల్గొన్నారు.

వోల్‌ట్రాన్ భాగస్వామ్యంతో టాటా ఈవీ మెగా చార్జింగ్ స్టేషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-ఏలూరు: ప్రముఖ ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా.ఈవీ, వోల్‌ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా టాటా ప్రయాణీకుల విద్యుత్ వాహన సంస్థ మరియు టాటా మోటార్స్ ప్రయాణీకుల వాహనాల విభాగం చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ బాలజీ రాజన్ మాట్లాడుతూ టాటా ఈవీ మెగాచార్జర్‌ల నెట్‌వర్క్‌ను దేశ వ్యాప్తంగా 70కి పైగా క్రియాశీలక ప్రాంతా లకు పెంచుతుంద న్నారు. ఈ కార్య క్రమం ద్వారా, టాటా ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ

సంస్థలతో (సిపివోలు) చురుకుగా భాగస్వామ్యం కుదుర్చుకుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు మరియు పట్టణ జనసమ్మర్థ ప్రాంతాలలో అతివేగ ఛార్జింగ్ దారులను (కారిడార్లను) ఏర్పాటు చేస్తోందన్నారు. వోల్‌ట్రాన్ ప్రతినిధి రాజా శేఖర్ ఉప్పుటూరి మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ - తెలంగాణలోని అన్ని ప్రధాన రహదారుల వెంబడి మా ఉమ్మడి బ్రాండ్‌తో కూడిన టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్ స్టేషన్ లను ప్రారంభించడానికి టాటా.ఈవీతో భాగస్వామ్యం అయ్యామని చెప్పారు. శ్రీకాకుళం విజయ వాడ కారిడార్ వెంబడి ప్రతి స్టేషన్‌లో అధిక విశ్వసనీయత గల ఆరు చార్జింగ్ కనెక్టర్లు, పరిశుభ్రమైన శౌచాలయాలు మరియు కేఫెటేరియాలు ఉన్నాయని చెప్పారు.

డిజిటల్ అడంగల్ ఇవ్వండి : సీపీఐ వినతి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలోని ఎర్రంపేట గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 245, 246, 247 లో సుమారు 26 ఎకరాల కొండగుట్ట పోరంబోకు భూమిని ఎర్రంపేట గ్రామంలో ఉన్న దళిత పేద మహిళల పేరున ఒక్కొక్కరికి 50 సెంట్లు చొప్పున 2005వ సంవత్స రంలో సీపీఐ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. లబ్ధిదారులకు పట్టాలు, పాస్ పుస్తకాలు, ఇచ్చినప్పటికీ, బ్యాంకులలో పట్టాదారు పాసుపుస్తకాలను పెట్టుకుని రుణాలు తీసుకొని ప్రభుత్వం ఇచ్చే రైతు భరోసా లబ్ధిదారులు గానే ఉన్నారే కానీ, లబ్ధిదారుల పేరున డిజిటల్ అడంగల్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. లబ్ధిదారులు రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారని, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు



నాగరాజును సీపీఐ నాయకులు కలసి డిజిటల్ అడంగల్ చేసి అడంగల్ కాపీలు ఇప్పించవలసిందిగా కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఆంజనేయరాజు, వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి గోలిమే బాల యేసు, ఎర్రంపేట గ్రామ కార్యదర్శి చింతలపూడి దుర్గారావు, సీనియర్ నాయకులు దుగ్గిరాల నారాయణరావు, బేతాళ నాగరత్నం, సుందరమ్మ, అల్లంపల్లి వెంకటేశ్వరరావు, కాటన్ ధర్మయ్య, నాగేశ్వరరావు, మంగమూరు సుచంద్రం, చోడగిరి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మధుమేహ దినోత్సవం

విశాలాంధ్ర - నల్లజర్ల : నల్లజర్ల మండలం పోతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 12 సెంటర్ల వద్ద శుక్రవారం ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ చదలవాడ శైలజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు హెల్త్ సూపర్వైజర్,, ఎమ్మెల్ హెచ్పీలు, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్ట్, ఆశ వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రాచపల్లి ప్రసాద్

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ: ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్(పిపి) గా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ రాచపల్లి ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు జారీ అయిన ప్రభుత్వ ఉత్తర్వులను ఆయనకు రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అందజేసారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే కార్యాలయంలో ఉత్తర్వులు అందించిన తరువాత ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ పేదప్రజలు, బలహీన వర్గాలు నివసిస్తున్న 49వ వార్డు ప్రాంతంలో ప్రజలకు సేవ చేస్తూ, గతంలో కార్పొరేటర్ గా సేవలు అందించడమే కాకుండా ఒక న్యాయవాదిగా ఇటు పార్టీకి, అటు పేద ప్రజలకు సేవలు అందిస్తున్న రాచపల్లి ప్రసాద్ ని పిపిగా నియమించడం అభినందనీయమన్నారు. కనక విశ్వేశ్వర రావు, నామా సత్యనారాయణ, కొమ్మర్తి బాబ్జి, తుంపాల శారదా, నూకలు శ్రీనివాస్, పూడి నవీన్, దక్షిణ మూర్తి, పి ఎల్ ఎన్ ప్రసాద్, సాయి ప్రశాంత్, సి హెచ్ గురు కిషోర్, ఈ సత్యనారాయణ, ఎన్ ఎస్ వి ప్రసాద్, బి శ్రీనివాస్, రాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నెహ్రూ జయంతి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ: స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాలలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నెహ్రూ జయంతి నిర్వహించారు. ముందుగా కళాశాల డైరెక్టర్ శ్రీమతి తేతలి సత్య సౌందర్య, ప్రిన్సిపాల్ ఎం.కే.ఎస్. ప్రసాద్ తో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పి ఓ దంటు వీర వెంకటరావు, అధ్యాపకులు కీర్తన, ప్రియాంక, సౌజన్య, కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నిడదవోలు ఎంపీడీవోగా సత్యనారాయణ

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా టి.వి.సత్యనారాయణ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన పెంటపాడు మండలం ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా సేవలందించి పదోన్నతపై నిడదవోలు మండల అభివృద్ధి అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టారు.

అంగన్‌వాడీలను పాఠశాలల్లో విలీనం నిలిపివేయాలి

విశాలాంధ్ర - సీతానగరం: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గల అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది తమ పరిధిలో గల గ్రామ సచివాలయాలలో పంచాయితీ కార్యదర్శులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది మాటాడుతూ ప్రీస్కూల్ పిల్లలు తగ్గిపోతున్నారనే కారణం చూపి అంగన్వాడీ సెంటర్లను విలీనం చేయాలని ప్రభుత్వ ప్రయత్నాలు వెంటనే నిలిపి వేయాలన్నారు. అలాగే 3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ సెంటర్లో ఉండే విధంగా జీఓ ఇవ్వాలి, ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలి, ఎస్ఆర్ఎస్ రద్దు చేయాలి, మెనూ క్వాంటీటీ పెంచాలి, ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫామ్, టై, బెల్ట్, బూట్లు ఇవ్వాలి, అంగన్వాడీలకు అదనపు పనులు అప్పగించరాదు. ఆన్లైన్ వర్క్ తగ్గించాలనే డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది అని అన్నారు.

గ్రంథాలయ వార్షికోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - కొవ్వూరు : పుస్తక పఠనం వార్తాపత్రికలు చదవడం వలన విజ్ఞానవంతులు అవుతారని మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అన్నారు. కొవ్వూరు పట్టణంలో గల ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయాధికారి కె. సుగుణ కుమారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్న కుమారి గాంధీ విగ్రహానికి సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాలవేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం జూనియర్స్ సీనియర్స్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సందేశాత్మక కథలు చెప్పటం పోటీ నిర్వహించడం జరిగినది. ఈ పోటీలలో న్యాయ నిర్ణయాతగా గోవర్ధనం శ్రీనివాసమూర్తి (విశ్రాంత) సంస్కృత పాఠశాల ప్రధానోపాధ్యాయులు న్యాయం నిర్ణయతగా వ్యవహ రించారు. ఈ పోటీలలో సుమారు 60 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో...

విశాలాంధ్ర-తాళ్లపూడి: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా తాళ్లపూడి శాఖా గ్రందాలయం లో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా తాళ్లపూడి తహసీల్దార్ సరస్వతీమాత విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. రిబ్బన్ కటింగ్ చేసి జాతీయ గ్రంధాలయ వారోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలల దినోత్సవం నేపథ్యంలో భారత్. మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ సిహెచ్. ఆంజనేయులు, రీడర్స్ ఫోరమ్ అధ్యక్షులు గుండుబోగుల ఆదినారాయణ, చదువ రులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. గ్రంధాలయ అధికారి ఏ నరేష్ వారోత్సవాల కు విచ్చేసిన అతిథులకు స్వాగతం పలికారు.

నెహ్రూ సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర - నిడదవోలు : భారతదేశ మొదటి ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా చిల్డ్రన్స్ డే ను నిడదవోలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లోజవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి, సమిశ్రగూడెంలోని పండిట్ జవహర్లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ధారపురెడ్డి సుజాత, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బషీర్, పుచ్చకాయల వరప్రసాద్, గుర్రం రమేష్, సీనియర్ నాయకులు వంగూరి వెంకన్న, మహమ్మద్ గన్వర్ ఖాన్, కళ్లెం ఆనందరావులుపాల్గొన్నారు.

పభుత్వ డిగ్రీ కళాశాలలో...

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో సీతానగరం గ్రామంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా భారత దేశ ప్రథమ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ 136వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టిబాబు నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అలేఖ్య, మనాక్షి వాణి, వెంకటేష్ ఫణీంద్ర కుమార్, శివదుర్గా ప్రసాద్, మనోహరి, విద్యార్థులు పాల్గొన్నారు.

'పది' పరీక్ష కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర-దేవరపల్లి: తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎం అమలకుమారి,పరీక్ష విభాగపు సీనియర్ సూపరిండెంట్ ఉమా మహేశ్వరరావు, పరీక్ష విభాగపు సెక్షన్ ఇంచార్జ్ రాజకుమార్‌లు మండల విద్యాశాఖ అధికారులు ఎం. తిరుమల దాసు, కె.ఆర్.ఎస్ వి వి. అప్పారావులతో కలిసి గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్ల దేవరపల్లి మరియు గోపాలపురం మండలంలలోని పదో తరగతి పరీక్ష కేంద్రంను పరిశీలించారు. దేవరపల్లి మండల విద్యాశాఖ అధికారులు ఎం తిరుమల దాసుఅప్పారావు,నల్లజర్ల మండల విద్యాశాఖ అధికారులు వై. సత్యనారాయణ , భగవతీదేవి గోపాలపురం మండల విద్యాశాఖ అధికారులు జి. శ్రీనివాసరావు, ఏ మహేశ్వరరావులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే 'మద్దిపాటి' జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-దేవరపల్లి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో గోపాలపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పుట్టినరోజు వేడుకలు దేవరపల్లి మండలం గొల్లగూడెం దివ్యాంగుల ఆశ్రమంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు అభిమానులు, కూటమి పార్టీల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేకును కట్ చేసి ఆశ్రమంలోని దివ్యాంగులకు అందించారు.అనంతరం వారికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అభిమానులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

దేవరపల్లి సొసైటీలో సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి సొసైటీలో శుక్రవారం నాడు 72వ సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు శుక్రవారం ఉదయం సొసైటీ అధ్యక్షుడు ఉప్పులూరి రామారావు డైరెక్టర్లు కవల సీతారత్న సూర్యకుమారి తంగెళ్ల శ్రీనివాస్ సహకార జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు ఉప్పులూరి రామారావు మాట్లాడుతూ దేవరపల్లి సొసైటీలో సహకార వారోత్సవాలు ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు సహకార రంగంలో సొసైటీలో పాత్ర గురించి వివరించారు ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి కల్లూరి శ్రీనివాస శర్మ గుడ్ల వెంకటేశ్వరరావు మణికంఠ సురేష్ రైతులు పాల్గొన్నారు అదేవిధంగా సహకార ఉత్సవాల సందర్భంగా సొసైటీ పరిధిలోని దేవరపల్లి రామన్నపాలెం సుబ్బరాయపురం దోమంతన గూడెం కొత్తగూడెం అచ్చయ్యపాలెం బుచ్చయ్యపాలెం నూకల ఎంపీపీ స్కూల్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు విద్యలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి 1500 రూపాయలు చొప్పున నగదు బహుమతి అందజేశారు.

జగ్గంపేట ఎండిఓగా వైవీవీఎన్ఎస్ లక్ష్మి

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేట పరిషత్ అభివృద్ధి అధికారినిగా పదోన్నతిపై వచ్చి ప్రస్తుతం FAC MPDOగా విధులు నిర్వహిస్తున్న ఎవిఎస్ చంద్రశేఖర్, పరిపాలన అధికారి వారి వద్ద నుండి శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈమె రాజానగరం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేశారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - అమలాపురం రూరల్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మి గ్రామంలో వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం పట్ల కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. నియోజకవర్గ వైసిపి పార్టీ కో ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ మాట్లాడుతూ పేదలకు వైద్య విద్యను దూరం చేయలనే ఉద్దేశంతో నేటి కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ముమ్మిడివరం మండపేట నియోజకవర్గ వైసీపీ పార్టీ పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల నిర్మాణం పిపిపి పద్ధతిలో చేయడం ద్వారా వైద్యానికి వైద్య విద్యానికి మధ్యతరగతి వారు సైతం దూరం కావలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ వైసిపి అధ్యక్షులు గుత్తుల చిరంజీవి, సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి, సాకుర్రు మాజీ సర్పంచ్ ముళపర్తి సత్యనారాయణ, గోవ్వాల రాజేష్, సరేళ్ల రామకృష్ణ, దాసరి అరుణ డేవిడ్, చొల్లంగి సుబ్బిరాం, కేతా భానుతేజ, దొంగ బాలాజీ, ముషిణి రాఘవ మరియు తదితరులు పాల్గొన్నారు.

మురారిలో మన మిత్రా ప్రచారం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం మురారి గ్రామ పంచాయతీ నందు శుక్రవారం "మన మిత్ర ప్రచారం" కార్యక్రమం ఎంపీడీవో కె హరికృష్ణ సత్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. "ప్రజల చేతిలో ప్రభుత్వం" కార్యక్రమమునకు పెద్దాపురం డివిజన్ డెవలప్మెంట్ అధికారిణి ఎం శ్యామల పాల్గొన్నారు. పంచాయతీ అభివృద్ధి అధికారులతో గూగుల్ మీట్ కండక్ట్ చేసి మండలంలోని కలెక్షన్స్ మరియు తదితర అంశములపై రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐఎస్ శ్రీనివాస్, పరిపాలనాధికారి కె చంద్రరావు, మురారి పంచాయతీ అభివృద్ధి అధికారి, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్య యూనివర్సిటీలో గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి కె అశోక్ కుమార్ తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా మేడపాటి శ్రీనివాస రెడ్డి పాల్గొని ముందుగా అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమంలో అయ్యంకి చేసినటువంటి సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. రిజిస్ట్రార్ డా జి సురేష్ మాట్లాడుతూ మేము చదువుకున్నప్పుడు లేని సదుపాయాలు ఇప్పటి విద్యార్థులకు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డీన్ డా కిషోర్, గ్రంథాలయ అధికారి కె అశోక్ కుమార్ మాట్లాడారు.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రం, బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి, రిజిస్ట్రార్ డా జి సురేష్, డా కె రవిశంకర్, డా డి సతీష్ కుమార్, ఎస్‌టివిఎస్ కుమార్, విలాస్ చవాన్, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ డా డి కిశోర్, చీఫ్ లైబ్రేరియన్ కె అశోక్ కుమార్, లైబ్రరీ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

'కిమ్స్'లో ప్రపంచ మధుమేహ దినోత్సవం

విశాలాంధ్ర - అమలాపురం : ప్రపంచ మధుమేహ (షుగర్) దినం సందర్భంగా కిమ్స్ హాస్పిటల్‌లో నవంబర్ 14వ తేదీ శుక్రవారం షుగర్ వ్యాధి నిర్వహణ మరియు నిర్మూలన గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించామని కిమ్స్ డీన్ డా.ఆనంద్ ఆచార్య తెలిపారు. ఈ సంవత్సరం "జీవిత వివిధ దశలలో డయాబెటిస్" అనే నినాదంతో వయసును బట్టి ఎవరు ఎటువంటి చికిత్స తీసుకోవాలి, ఎటువంటి జీవన విధాన మార్పులు అవసరం అనే అంశాలపై అవగాహన పెంచడమే ఈ "మధుమేహ దినం" జరుపుకోవడం ముఖ్య ఉద్దేశ్యమని కిమ్స్ జనరల్ మెడిసిన్ విభాగాధిపతి, ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ ప్రవీణ్ మస్కె తెలిపారు. వయస్సుతో నిమిత్తం లేకుండా అన్ని వయస్సుల వారిని పట్టి పీడిస్తున్న ఈ షుగర్ వ్యాధిని తొలి దశలో తెలుసుకుంటే తగిన చికిత్స ద్వారా పూర్తిగా నివారించగలమన్నారు. కార్యక్రమాలలో డీన్ డా.ఆనంద్ ఆచార్య, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.సుబ్బారావు, మెడికల్ డైరెక్టర్ డా హరి కిరణ్ వర్మ, అడిషనల్ సూపరింటెండెంట్స్ డాక్టర్ సలాం, డాక్టర్ వరద, అసిస్టెంట్ సూపరింటెండెంట్ డాక్టర్ శరణ్య, ఎండోక్రానోలో జిస్ట్ డాక్టర్ ప్రవీణ్, పీడియాట్రిక్ విభాగాధిపతి డాక్టర్ అమరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర - కొత్తపేట : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, ఆధునిక దేవాలయాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత చదువులతల్లి సరస్వతీ దేవి, భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం, గాడిచర్ల హరిసర్వోత్తమరావు మొదలైన మహామహులు గ్రంథాలయ ఉద్యమానికి ఊపిరులూది సమాజంలో విద్యాభివృద్ధికి కృషి చేశారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, పాలూరి సత్యానందం, విల్లా మారుతీ, తమ్మన సాయి ప్రసాద్, యెలిశెట్టి ప్రభాకర్, వాసంశెట్టి సత్యనారాయణ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పిల్లలే దేశానికి బలం, భవిష్యత్తు

విశాలాంధ్ర - మామిడికుదురు : పిల్లలే ఈదేశానికి బలం, భవిష్యత్తు అని దీప్తి విద్యాసంస్థలు కరస్పాండెంట్ డివివి సత్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకుని మామిడికుదురు దీప్తి పాఠశాలలో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకు పిల్లల పట్ల ఉన్న అపారమైన ప్రేమ, అభిమానం, ఆదరణకు గుర్తుగా ఆయన జన్మ దినోత్సవాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఉపాధ్యాయులు అన్నారు. దేశభక్తిని పెంపొందించేలా విద్యార్థులు వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

చిన్నారులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు అఖిల్ స్కూల్లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు ఆటల పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎక్సైజ్ ఎస్ఐ వంశీ రామ్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. అఖిల్ స్కూల్ అధినేత ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఏటా నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపు కుంటామని విద్యార్థులకు తెలియ జేశారు. అఖిల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇనకోటి సునీత స్కూల్ ఇంచార్జి ఆర్ నాగశ్రీ, కాలేజీ ప్రిన్సిపాల్ పిదుగు హరికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రాజోలు : నియోజకవర్గంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ఉపాధ్యాయులందరూ విద్యార్థులతో కలిసి బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత దేశ మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి బాలల దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. విశ్వేశ్వరయపురం వివేకానంద పాఠశాల, పొదలాడ శాంతినికేతన్ పాఠశాలలో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు. చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

చైన్ స్నాచర్ అరెస్ట్

రూ.10లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం

విశాలాంధ్ర - అమలాపురం : ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకున్న తరువాత సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చైన్ స్నాచింగ్లకు పాల్పడుతున్న సాధనాల వెంకటేష్ అనే వ్యక్తి నుంచి పది లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. దొంగిలించిన బంగారం తన అమ్మమ్మ ఇంటిలో దాస్తూ అవసరం మేరకు ఖర్చు చేసుకుంటూ ఉండేవాడన్నారు. 2023-2025 మధ్య కాకినాడ, కరప, ద్రాక్షారామ, వెంటూరు ప్రాంతాల్లో ఆరు చైన్ స్నాచింగ్‌లు చేసినట్టు దర్యాప్తులో తేలిందని ఎస్పీ తెలిపారు. నిందితుడు మాస్క్ టోపీ ధరించి, తన మోటార్ సైకిల్ నెంబర్ ప్లేట్ మార్చి, ఫోన్‌ను ఫ్లైట్ మోడ్‌లో పెట్టి, స్కూటీపై వెళ్తున్న మహిళలను టార్గెట్ చేస్తూ వారి మెడలోని బంగారు చైన్‌లను లాక్కొని పరారవుతూ వచ్చాడన్నారు. అరెస్ట్ సమయంలో అతని వద్ద నుంచి ఏపీ05 డిబి 1709 గ్లామర్ బైక్, 112.784 గ్రాముల బంగారం (5 బంగారు త్రాడులు, 10 గ్రా. బంగారు ముక్క) స్వాధీనం చేసుకున్నామని ఆయన అన్నారు. ఈ కేసును పరిష్కరించడానికి గాను 250 సీసీటీవీ కెమెరాలను పరిశీలించి, 5 ప్రత్యేక బృందాలతో పనిచేసి నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశామన్నారు. రామచంద్రపురం సీఐ, ద్రాక్షారామ ఎస్, క్రైమ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా అభినందించారు. కేసు చేదనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి జిల్లా ఎస్పీ క్యాష్ రివార్డ్ అందించారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో వృద్ధులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో చలి తీవ్రత పెరుగుతున్న కారణంగా ఈ దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు. వృద్ధులు ఇబ్బందులు పడకుండా తమ వంతు బాధ్యతగా దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా వంద మంది వృద్ధులకు దుప్పట్లు అందజేశారు.

విద్యార్థుల అభివృద్ధే దేశాభివృద్ధి

విశాలాంధ్ర - కడియం : విద్యార్థుల అభివృద్ధే దేశాభివృద్ధి అని, విద్యార్థులను దేశానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కడియం ఎంఈఓ 2 వై నాగేశ్వరరావు అన్నారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రధానోపాధ్యాయులు టి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ నాగేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ బాగా చదివి కన్న తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు పాటలు, డాన్స్ లు, ప్రసంగాలు, డ్రాయింగ్, డిబేట్స్, ఆటలు తదితర అంశాలలో పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జె రమేష్, రామకృష్ణంరాజు, బూసి సువర్ణవేణి, డేవిడ్, సూరిబాబు, శ్రీనివాసు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిరాం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అమలాపురం రూరల్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకుడు చెరుకూరి సాయిరాం జన్మదిన వేడుకలు అమలాపురం రూరల్ మండలం బండారులంక శ్రీ బాసిన విశ్వనాథం కళ్యాణ మండపం నందు శుక్రవారం ఘనంగా జరిగింది. సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు గజమాలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సాయిరాం జన్మదిన వేడుకలు సందర్భంగా అమలాపురం కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అభిమానులు ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరం మరియు రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగ పరుచుకోవాలని ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహ మూర్తి(బుజ్జి) అన్నారు. ఈ మేరకు మండలంలోని సిరిపురం గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవి రాజేష్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి), మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్, నగర పంచాయతీ

నాయకులు అలమండ చలమయ్య రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని 17శాతం లోపు తేమ ఉండేలా ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీతల నూకరాజు, తహసిల్దార్ కుసరాజు, ఎండిఓ రవికుమార్ వర్మ, కూటమి నాయకులు, దనేకుల భద్రరావు, వనుం మంగ, దణేకుల అర్జున్నదేవుడు, సంఘన ప్రభుజి, కూనపురెడ్డి సుబ్బారావు, కొప్పుల బాబ్జి, అవసరాల సూర్యప్రకాశరావు, నూకతాటి ఈశ్వరుడు, బస్సా ప్రసాద్, మైరాల కనకారావు, అవసరాల సూర్యనారాయణ, గంగిరెడ్ల మణికంఠ, కర్రి సుబ్బారావు, పలివెల శ్రీనివాస్, తదితర కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

జనసేనను బలోపేతం చేస్తా: చినబాబు

విశాలాంధ్ర - అల్లవరం : జనసేన పార్టీని గ్రామాల నుండి బలోపేతం చేస్తానని మాజీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గునిశెట్టి

చినబాబు అన్నారు. చినబాబు పుట్టినరోజు వేడుకల్లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు ఎన్డీఏ కూటమి అమలాపురం నియోజకవర్గం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు విచ్చేసి చినబాబుకి సాలువాతో సత్కరించారు. నియోజవర్గంలో పలు గ్రామాల నుండి ఎన్డిఏ కూటమి నాయకులు అధిక సంఖ్యలో విచ్చేసి చినబాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో అమలాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కంచిపెల్లి అబ్బులు, అమలాపురం మాజీ మున్సిపల్ చైర్మన యాళ్ల సతీష్, అల్లవరం టిడిపి అధ్యక్షులు రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు, అమలాపురం రూరల్ జనసేన పార్టీ అధ్యక్షులు లింగోలు పండు, అమలాపురం నియోజకవర్గం నీటిపారుదల శాఖ డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ దాట్ల గోపిరాజు, అల్లవరం సొసైటీ అధ్యక్షులు కంకిపాటి గోపి, కొమరగిరిపట్నం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మంతెన సురేష్, వైయస్సార్సిపి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మెట్ల రామ్మూర్తి సొసైటీ డైరెక్టర్ బొంతు సత్యనారాయణతో పాటు పార్టీలకు అతీతంగా వందలాదిమంది కార్యకర్తలు చినబాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

నెహ్రూ సేవలు చిరస్మరణీయం..

విశాలాంధ్ర-రాజమండ్రి సిటీ : స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ప్రధాని, భారత రత్న, నవభారత నిర్మాత జవహర్‌లాల్ నెహ్రూ

జయంతి సందర్భంగా స్థానిక మెయిన్ రోడ్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా పాత కూరగాయలు మార్కెట్ వద్ద గల నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ ముఖ్య అతిథులుగా విచ్చేసారు. బాలేపల్లి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అభివృద్ధి పథంలో నడిపించడానికి పంచవర్ష ప్రణాళికలు, పెద్ద డ్యామ్ లు నిర్మాణం చేసిన ఘనత నెహ్రూకే దక్కుతుందన్నారు. టీకే మాట్లాడుతూ ప్రధాని మోదీ పదే పదే నెహ్రూపై విమర్శలు చేస్తున్నారని, నెహ్రూ దేశానికి చేసిన అభివృద్ధి నేటికి కూడా కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తోందన్నారు. పిసిసి కార్యదర్శి బెజవాడ రంగారావు, ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ నెహ్రూ దేశానికి చేసిన సేవలను చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం బాలలకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్స్ పంపిణీ చేసారు. ప్రచార కమిటీ అధ్యక్షులు డాక్టర్ వడయార్, జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దేవత సుధాకర్, అధికార ప్రతినిధి అడుసుమిల్లి రమేష్, మచిలీపట్నం జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్, సిటీ కాంగ్రెస్ సెక్రెటరీ పట్నాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ బత్తిన చంద్రరావు, డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్, జిల్లా లింగ్విస్టిక్ చైర్మన్ కిషోర్ కుమార్ జైన్, కేకేసి జిల్లా చైర్మన్ దొంతమళ్ల రామ్ కుమార్, తాడి హరిబాబు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభం.

విశాలాంధ్ర - కడియం : మండల కేంద్రమైన కడియం గ్రామంలో సుమారు 2.45 కోట్ల నిధులతో నిర్మించనున్న విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను శుక్రవారం కడియం ఉప సర్పంచ్ వెలుగుబంటి నాని ప్రారంభించారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కడియం ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ నేతృత్వంలో కడియం విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పనులు ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని, త్వరలోనే నిర్మాణం పనులు పూర్తిచేసి సబ్ స్టేషన్ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖా అధికారులు పాల్గొన్నారు.

లెనోరా వైద్య కళాశాలలో ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-రాజానగరం: మండల కేంద్రమైన రాజానగరంలోని కె ఎల్ ఆర్ లెనోరా దంత వైద్య కళాశాల నందు చిన్నారి విద్యార్థులకు శుక్రవారం ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు.జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కె ఎల్ ఆర్ లెనోరా దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో కళాశాల పీడియాట్రిక్ మరియు ప్రివెంటివ్ డెంటిస్ట్రీ విభాగం వైద్యులు నేతృత్వంలో రాజానగరం లోని కృషి స్కూల్కి చెందిన విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించడం తో పాటు దంతక్షయం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లెనోరా వైద్యులు,పిజి విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో నెహ్రూ జయంతి

విశాలాంధ్ర-నల్లజర్ల : దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహానేత భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ అని నల్లజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుడిగిన ఏడుకొండలు అన్నారు. నెహ్రూ జయంతి సందర్భంగా నల్లజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగెనా ఏడు కొండలు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చోడవరం హైస్కూల్ నందు జవహర్లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ఏఎస్వి వి సత్యనారాయణ, లలిత పద్మావతి, వీర్రాజు, నారాయణ, జయలక్ష్మి, లీలా దేవి, స్వరూప, యామిని దేవి రఘు వర్మ కృష్ణ పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యా సంస్థల్లో బాలల దినోత్సవం

విశాలాంధ్ర - రాజానగరం : జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలు నందు

బాలల దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా మండలంలోని కానవరం గ్రామంలోని గాయత్రి విద్యాసంస్థల నందు స్కూల్ చైర్మన్ వివివి ఎస్ ఎన్ మూర్తి నేతృత్వంలో జరిగిన వేడుకల్లో తొలుత భారతదేశ తొలి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ కి చెందిన స్కూల్ ఆఫ్ ఫార్మసీ, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ దివాన్ చెరువులోని ఎంపీపీ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నెంబర్2లో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు.

కందికుప్ప, కాట్రేనికోనలో సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర-కాట్రేనికోన : అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కందికుప్ప పీఏసీఎస్ కార్యాలయం వద్ద సహకార పతాకం సంఘ చైర్ పర్సన్ నూకల వి వీఎస్ఎన్వి ప్రసాద్ (మూర్తి) ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పర్సన్స్ కాలాడి వీరబాబు, బొంతు శివకుమార్, సంఘ సీఈఓ యర్రంశెట్టి రామచంద్రరావు, సిబ్బంది. సీనియర్ సంఘ సభ్యులు సంఘం, నూకల కొండలరావు, పాలెపు ధర్మారావు, ఉదయ్ పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం

బొడ్డు వెంకట రమణ చౌదరి

విశాలాంధ్ర - రాజానగరం,సీతానగరం,కోరుకొండ : గత కొన్నేళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రుడా చైర్మన్, నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. రాజానగరం నియోజకవర్గం లోనీ బూరుగు పాడు టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజాదర్బార్‌కు అర్జీదారులు పోటెత్తారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రుడా చైర్మన్ కు వినతి పత్రాలు అందజేశారు. దీనిలో భాగంగా శ్రద్ధగా విన్న సమస్యలు పరిష్కార మార్గాలు వెంటనే చూపాలని, అధికారులతో చరవాణిలో చర్చించారు. ఈ సందర్భంగా రుడా చైర్మన్ మాట్లాడుతూ సమస్యలు లేని గ్రామాలు నిర్మించాలన్నారు. ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి పనులు చేపడుతుందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ కృషితో ఆంధ్రప్రదేశ్లో బ్రూక్ఫీల్డ్ అసెట్ మేనేజ్మెంట్ రూ.లక్షా పది వేల కోట్ల పెట్టుబడి పెడుతోందని చెప్పారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఇది మరో భారీ పెట్టుబడి అని పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్, బ్యాటరీ, పంప్ స్టోరేజ్ రంగాల్లో బ్రూక్ఫీల్డ్ పెట్టుబడులు పెడుతున్నట్లు

వివరించారు. రియల్ఎస్టేట్, బీసీసీలు, ఇన్వా, పోర్టుల్లోనూ పెట్టుబడులు ఏపీ కు రావడం శుభపరిణామం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగిశెట్టి చంటిబాబు, ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్గా రాజానగరం గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు నీలపాల అరవ రాజు, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ తనకాల నాగేశ్వరావు,పార్టీ అధికార ప్రతినిధి నూనె వెంకన్న,పార్లమెంటు జెనరల్ సెక్రటరీ డాక్టర్ అత్రు రాజేష్,మాజీ జడ్పీటీసీ కొల్లం రత్నం, చిట్టిప్రోళ్ళ పద్దరాజు, సంగుల శ్రీను, కోరుకొండ మండల టీడీపీ అధ్యక్షులు దూది కాంతారావు, సింగవరం సర్పంచ్ సంగన్న చిన్న పోసయ్య, సీతానగరం మండల టీడీపీ సోషల్ మీడియా కన్వీనర్ పి.శ్రీను, మూడు మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారం

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్రంలో గత రెండు రోజులుగా పండుగ వాతావరణం నెలకొందని బిజెపి రాష్ట్ర భవన నిర్మాణ కమిటీ సభ్యుడు ఇంజనీర్ గట్టి సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో భాగంగా రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో పేదల గృహ ప్రవేశాలు శుభపరిణామం అన్నారు. ఆయన గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పాలకులుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఏపి సిఎం చంద్రబాబు చిరస్థాయిలో నిలుస్తారన్నారు. 2025 ఆగష్టు నాటికి 4.95 కోట్ల ఇళ్లను పేదలకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించగా ఇప్పటికే 4.12 కోట్ల ఇళ్లను కేటాయించ నట్టు వివరించారు. సుమారు 3 లక్షల మంది లబ్దిదారులకు పూర్తి చేసిన ఇళ్లను అందించినట్టు తెలిపారు.

SR YVS & SRI BRM COLLEGE OF PHYSICAL EDUCATIOM
MUKTESWARAM, 533211, INAVILLI (M),
DR BR Ambedkar Konaseema Dt.
Admission Notification for B.Ed Spot and Management 2025 -26.
ELIGIBILITY : Any Bachelor's Degree with 40% Marks for OC and 35% Marks for BC, SC, and ST in Aggregate, with or without PECET- 2025..
Total intake : **100 + 10 (EWS)**
CAT A Vacancy seats : **57 (Including EWS)**
CAT B vacancy seats : **25**
Registration fee : **200/-**
College Status : **Non-Minority.**
Applications are invited and attend along with originals on or before **16-11-2025.**
Contact : **9346618336** **Secretay & Correspondent**

D.R.K.REDDY COLLEGE OF PHYSICAL EDUATION
(Affiliated to Adikavi Nannaya University))
Gollala Mamidada, E.G.Dt.,(AP), Phone:0884-2319568
Website: www.drkreddyphysicaleducation.org
B.P.Ed. & D,P.Ed. UNFILLED/CATEGORY-B SEATS
ADMISSIONS 2025-26
Few Unfilled/Management(Category-B)quota seats are available in both B.P.Ed. and D.P.Ed.Courses. Eligible candidates may attend the institutional Spot Admissions in the college on or before 17-11-2025 with all original certificates & necessary fee.
Contact: 9573545333, 9494488878

DVR & DS Memorial Deepthi B.Ed College
MAMIDIKUDURU, Mamidikuduru Mdl & Village , Dr BR Ambedkar Konaseema Dt.
Admission Notification for B.Ed Spot and Management 2025 -26.
ELIGIBILITY : Any Bachelor's Degree with 50% Marks for OC, and 40% Marks for BC, SC and ST in Aggregate, with or without EDCET- 2025.
Total intake : **50 + 5 (EWS)**
CAT A Vacancy seats : **30 + 5**
CAT B (Man quota) : **12**
Registration fee : **200/-**
College Status : **Non-Minority.**
Applications are invited and attend along with originals on or before **16-11-2025.**
Contact : **9491443264** **D.V.V Satyanarayana**
Date: **14 -11-2025** **Secretary & Correspondent**

LITTLE COLLEGE OF EDUCATION, VENKATAYAPALEM
DRAKSHARAMA-533262, Ramachandrapuram Mdl , Dr BR Ambedkar Konaseema Dt.
Admission Notification for B.Ed Spot and Management 2025 -26.
ELIGIBILITY : Any Bachelor's Degree with 50% Marks for OC, and 40% Marks for BC, SC and ST in Aggregate, with or without EDCET- 2025.
Total intake : **50 + 5 (EWS).**
CAT A Vacancy seats : **14 + 3 (EWS)**
CAT B vacancy seats : **12**
Registration fee : **200/-**
College Status : **Non-Minority.**
Applications are invited and attend along with originals on or before **16-11-2025.**
Contact : **9441481111, 9493747420**
Date: **14 -11-2025** **Secretary & Correspondent**

గ్రంథ పఠనంతోనే జ్ఞాన సముపార్జన సాధ్యం

విశాలాంధ్ర - కాకినాడ : సమ సమాజ నిర్మాణానికి, పురోభివృద్ధికి జ్ఞానమే మూలమని, గ్రంథాలయాల వినియోగం ద్వారా పుస్తక పఠనం అలవర్చుకొని విజ్ఞానవంతులు కావాలని కాకినాడ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జున అన్నారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ వివేకానంద పార్క్ లో గల గాంధీ నగర్ శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ

గ్రంథాలయ సందర్శన చేయడం, పుస్తక పఠనం ద్వారా మెరుగైన అభివృద్ధి సాధిస్తారని ఆయన అన్నారు.

ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కాకినాడ గాంధీ నగర్ శాఖా గ్రంథాలయంలో పాఠ శాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నామని, పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 20వ తేదీన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ సందర్భంగా కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. మల్లిబాబుచే బహుమతి ప్రదానం చేస్తామని గ్రంథాలయ అధికారి ములంపాక శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు వై.సత్యనారాయణమూర్తి, సంస్కార భారతి ప్రధాన కార్యదర్శి, ఆధ్యాత్మికవేత్త గునుపూడి సావిత్రి ప్రసాద్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థలతో పరిశోధన సహకారాన్ని విస్తరించాలి

ఏఎన్ఆర్ఎఫ్ పెయిర్ ప్రాజెక్ట్ డైరెక్టర్,ఐఐటి ఆచార్యులు చంద్రశేఖర్ శర్మ

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం : ప్రభుత్వ సంస్థలతో పరిశోధనా సహకారాన్ని విస్తరించడంతోపాటు పరిశోధనా కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని ఏఎన్ఆర్ఎఫ్ ఫెయిర్ ప్రాజెక్ట్ డైరెక్టర్, హైదరాబాద్ ఐఐటీ ఆచార్యులు డాక్టర్ చంద్రశేఖర్ శర్మ సూచించారు. ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వీరమణారావు ఆధ్వర్యంలో ఏఎన్ఆర్ఎఫ్ పెయిర్ ప్రథమ్ ప్రాజెక్ట్

సమావేశాన్ని నిట్ విద్యా సంస్థలోని పరిపాలనా భవనంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ చంద్రశేఖర్‌శర్మ మాట్లాడుతూ పెయిర్ ప్రాజెక్టు ద్వారా లభ్యమయ్యే పరిశోధనా అవకాశాలు, సాంకేతిక నైపుణ్య కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళిక, పరిశోధనలకు సంబంధించిన సహకారం వంటి అంశాల గురించి తెలియజేశారు. అనంతరం డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ, ఏఎన్ఆర్ఎఫ్ ఫెయిర్ ప్రాజెక్ట్ ఏపీ నిట్ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి కలిసి చంద్రశేఖర్ శర్మను జ్ఞాపిక, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ కార్తీక్ శేషాద్రి, వినోద్‌కుమార్ రాజాతోపాటు డీన్‌లు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కృషి చేయాలి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : బాల కార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరి, బాలల అక్రమ రవాణా దుశ్చర్యల నుంచి బాలలను రక్షించడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ పిలుపునిచ్చారు. బాలల సంక్షేమం, విద్య, ఆరోగ్యం, పోషణ మొదలైన విషయాల పైన సమీక్షించి బాలల అభివృద్ధికి దోహదం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే ప్రభుత్వాల

ఉద్దేశమని అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా ఏలూరులోని శనివారపుపేట ప్రాంతంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో బాలల దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ చాచా నెహ్రూకు బాలల పైన ఉన్న ప్రేమకు నిదర్శనంగా ఈ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారన్నారు. రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.రచన మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూకు బాలల పై ఉన్న ప్రేమతో వారి అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలను పంచవర్ష ప్రణాళికలో చేర్చారని, బాలల విద్యతో పాటు జీవన అభివృద్ధికి ప్రణాళికలు రచించుకుని ముందుకు సాగాలని సూచించారు. తదనంతరం బాలలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన బాలలకు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు రాజేంద్రప్రసాద్, సిడబ్ల్యుసి ఇన్‌చార్జి చైర్మన్ పి. వెంకటేశ్వరరావు, సిడబ్ల్యుసి సభ్యులు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -జంగారెడ్డిగూడెం :జంగారెడ్డిగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ప్రారంభించారు. పత్తి పంట పండించిన రైతులు దళారులకు అమ్ముకోకుండా మార్కెట్ యార్డుకు తీసుకొచ్చి గిట్టుబాటు ధరకు విక్రయించుకోవాలని ఆయన సూచించారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని రహదారుల నిర్మాణాలు చేపట్టనున్నట్టు తెలిపారు. త్వరలోనే జంగారెడ్డిగూడెం ఏలూరు రహదారి పనులు ప్రారంభిస్తామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి ఏఎంసీ చైర్మన్ చిదరాల దుర్గా పార్వతి ,వైస్ చైర్మన్ మారిశెట్టి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్, మార్కెట్ డైరెక్టర్లు అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో కలెక్టర్ షణ్మోహన్ సమావేశం

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ ఓఎన్జీసీ అధికారులు, యానం పరిపాలన అధికారి అంకిత్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, యానం మాజీ మంత్రివర్యులు మల్లాడి కృష్ణారావు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావులతో సమావేశం నిర్వహించారు. గత ఆగస్టు 22న జరిగిన ఓఎన్జీసీ అగ్ని ప్రమాదం వలన మత్స్య సంపదకు, మత్స్యకారుల జీవనోపాధికి జరిగిన నష్టాన్ని అంచనా వేయుటకు ఏర్పాటు చేసిన సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సైంటిస్ట్ డాక్టర్ జోయ్..పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్వే వివరాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా యానం మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ మత్స్యకారులకు మత్స్య సంపద దొరకపోవడం వల్ల చాలా ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. మత్స్యకారుల సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించాలని కోరారు. ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ ఇదివరకు పోలిస్తే ఇప్పుడు సముద్రంలోనూ నదులలోనూ మత్స్య సంపద చాలా గణనీయంగా తగ్గిందన్నారు.

ఇటువంటి అగ్ని ప్రమాదాలు వలన ప్రజలలో భయాందోళన కలుగుతుందని వారందరికీ నమ్మకాన్ని కలిగించే విధంగా కంపెనీలు వ్యవహరించాలని భవిష్యత్తులో ఇటువంటి విపత్తులు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ఈ అగ్ని ప్రమాదం వల్ల ఏర్పడిన కాలుష్యం కాకినాడ తీర ప్రాంతానికి చేరటంతో ఇక్కడ ఉన్నటువంటి మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతింటుందన్నారు. గతంలో ఓఎన్జిసి జీఎస్పిసి పరిహారం కాకినాడ మత్స్యకారులకు ఇవ్వలేదని ఈసారి కాకినాడ మత్స్యకారులకు కూడా పరిహారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..ఓఎన్జీసీ పైప్‌లైన్ల ద్వారా మత్స్యకారుల జీవనోపాధి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వి కృష్ణారావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సదరం సర్టిఫికెట్ల జారీకి స్లాట్‌ల విడుదల

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా కొత్త సదరం సర్టిఫికెట్ల జారీ కోసం ప్రత్యేక శిబిరాలను నిర్వహించేందుకు అవసరమైన స్లాట్‌ల విడుదల నవంబర్ 14, 2025 నుండి ప్రారంభమైందని తూర్పు గోదావరి జిల్లా హాస్పిటల్ సర్వీసెస్ సమన్వయకర్త డాక్టర్ ఎం. పద్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మధుమేహంతో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఈ సంవత్సరం "మధుమేహం ముప్పు- అందరికీ ఉందని చెప్పు" అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. మధుమేహం చాలా ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ, చాలా మందికి ఈ వ్యాధి ఉన్న విషయం కూడా తెలియకుండా పోతుందని, దీని ప్రభావం పలు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, ఆరోగ్య

పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లా వ్యాప్తంగా ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, ప్రైమరీ హెల్త్ సెంటర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో కూడా మధుమేహంపై అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు, సిబ్బందికి షుగర్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్మ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ బి. శ్రీదేవి, ఎన్‌సిడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరిచంద్ర ప్రసాద్, డాక్టర్ షమ్మీ కుమార్, డిప్యూటీ డెమో సత్యవతి, సిహెచ్‌వో శర్మ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మంచినీటి చెరువులో పాములు మృతి

విశాలాంధ్ర - కరప : కరప మంచినీటి చెరువులో పాములు మృతి చెంది తేలాడు తున్నాయి. నీరు మొత్తం నీచు వాసన వస్తోందని, ఆ నీటిని తాగాలంటే భయమేస్తోందని

వాకర్స్ ఆందోళన చెందుతున్నారు. కలుషితమైన నీరు తాగడం వలన డయేరియా, కలరా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. చనిపోయిన పాముల అవశేషాలు నీటిలో కలియడం వలన అనేక అంటు రోగాలు వస్తాయని చెప్తున్నారు. నీటి శుభ్రత లేక త్రాగలేకపోతున్నామని గ్రామస్తులు పేర్కొంటున్నారు. చనిపోయిన పాములను చెరువులో నుండి తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ఇంటి స్థలానికి వెళితే లైంగిక వేధింపులు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఇంటి స్థలం ఇప్పిస్తానంటూ మహిళను లైంగికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తూ లింగంపర్తికి చెందిన చల్లపల్లి లోవకుమారి మీడియాను ఆశ్రయించింది. ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడుతూ మండలంలోని లింగంపర్తి గ్రామానికి చెందిన తిరుమలరౌతు

దుర్గాప్రసాద్ (లారా) తనను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని ఆమె ఆరోపించింది. తాను గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఇళ్ల స్థలానికి దరఖాస్తు పెట్టుకున్నానని, అక్కడ దుర్గాప్రసాద్ తనను చూసి పంచాయతీ కార్యాలయంకు దేనికి వచ్చావు, పని ఏంటి అని ప్రశ్నించగా ఇళ్ల స్థలానికి దరఖాస్తు చేసుకునేందుకు వచ్చానని తెలపగా, ఆధార్ కార్డ్ జిరాక్స్, ఫోన్ నెంబర్ తీసుకొని అందుబాటులో ఉండమని తెలిపాడు. అదేరోజు మధ్యాహ్నం తనకు ఫోన్ చేసి నీకు ఇళ్ల స్థలం కావాలంటే చాలా కష్టం నేను నాయకుడినని, నాకు పెద్ద పెద్ద నాయకులు తెలుసు కాబట్టి నీకు ఇళ్ల స్థలం వచ్చేలా చేస్తాను నువ్వు నా దగ్గర వచ్చి నా కోరికలు తీర్చాలని అసభ్య కరంగా మెసేజ్‌లు పెట్టినట్లు తెలిపింది. దుర్గాప్రసాద్ తనను చాలా సార్లు అసభ్యంగా మాట్లాడి ఏడిపించాడని ఆరోపించింది. దుర్గాప్రసాద్ మాట్లాడిన మాటలు తన వద్ద ఫోన్లో మాట్లాడిన మాటలు రికార్డింగ్ అయి ఉన్నాయని, మెసేజ్‌లు కూడా ఉన్నాయని, ఆ వ్యక్తి నుండి తనకు రక్షణ కల్పించాలని ఆమె మీడియా పూర్వకంగా కోరారు. ఆమె వెంట బిజెపి నాయకులు ఏనుగు ధర్మరాజు, గరికి నాగు తదితరులు ఉన్నారు.

బీహార్‌లో ఎన్డీఏ విజయం : ఎంపీ మహేష్ హర్షం

విశాలాంధ్ర - ఏలూరు : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. బీహార్ లో ప్రతిపక్ష కూటమి ఆచరణ సాధ్యంకాని హామీలను ఇచ్చినా, ఎన్ని దుష్ప్రచారాలు చేసినా బీహార్ యువత, ప్రజలు వాటిని నమ్మకుండా విజ్ఞతతో ఆలోచించి అభివృద్ధికి ఓటు వేయటం సంతోషకరమన్నారు. ఈ అద్భుత విజయం అందించిన బీహార్ ఓటర్లకు ఎంపీ ధన్యవాదాలు తెలిపారు.